
రామాయంపేట: మున్సిపల్‌లో మహిళా పోలింగ్ బూత్‌ను పరిశీలిస్తున్న కమిషనర్ ఉమాదేవి


రామాయంపేట ఎస్సీవాడ పోలింగ్ కేంద్రం వద్ద బారులు తీరిన ఓటర్లు


నిజాంపేట: నార్లపూర్ పోలింగ్ కేంద్రం వద్ద క్యూలో ఓటర్లు


నిజాంపేట: కల్వకుంటలో పోలింగ్ కేంద్రాన్ని సందర్శించిన పోలింగ్ సరళిని తెలుసుకుంటున్న మెదక్ బీఆర్ఎస్ అభ్యర్థి పద్మాదేవేందర్‌రెడ్డి

# మెదక్‌లో పోలింగ్ 86.69%

- **ప్రశాంతంగా ముగిసిన పోలింగ్**
- **మెదక్ జిల్లా వ్యాప్తంగా 86.69% పోలింగ్**
- **ఊరూర పోలీసు, పారామిలటరీ బలగాలు**
- **పోలింగ్ బూత్‌లను సందర్శించిన మెదక్ బీఆర్ఎస్ అభ్యర్థి పద్మాదేవేందర్‌రెడ్డి**
- **పోలింగ్ బూత్‌ను పరిశీలించిన ఎన్నికల జిల్లా ఎన్నికల అబ్జర్వర్ సంజయ్‌కుమార్, మెదక్ ఎస్పీ రోహిణి ప్రియదర్శిని**

మెదక్ రూరల్/మెదక్ అర్బన్/రామాయంపేట/రామాయంపేట రూరల్/రేగోడ్/నిజాంపేట/పాపన్నపేట/చిన్నశంకరంపేట, నవంబర్ 30: మెదక్ జిల్లా వ్యాప్తంగా పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. మెదక్ జిల్లా వ్యాప్తంగా నమోదైన పోలింగ్ 86.69 శాతం నమోదైందని అధికారులు వెల్లడించారు. గురువారం జిల్లా వ్యాప్తంగా పోలింగ్ సిబ్బంది ఉదయం 7 గంటలకు మొదలైన పోలింగ్ సాయంత్రం 5 గంటల వరకు ప్రశాంతంగా కొనసాగింది. ఎన్నికల్లో భాగంగా మెదక్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పద్మాదేవేందర్‌రెడ్డి రామాయంపేట పురపాలికతో పాటు అన్ని గ్రామాల్లోని పోలింగ్ బూత్‌లను పరిశీలించి అక్కడ ఉన్న బీఆర్ఎస్ నాయకులను పోలింగ్ సరళిని తెలుసుకున్నారు. ఈ ఎన్నికల్లో నూతనంగా ఓట్లు పొందిన యువతీ, యువకులు ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారు. పోలింగ్ బూత్‌ల పనితీరును జిల్లా ఎన్నికల అబ్జర్వర్ సంజయ్‌కుమార్, ఎస్పీ రోహిణి ప్రియదర్శిని, మండల ఎన్నికల అధికారులు రజనీకుమారి, ఉమాదేవి పర్యవేక్షించి సిబ్బందికి సూచనలు చేశారు. పాపన్నపేట మండల పరిధిలోని 58 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయగా, దాదాపు అన్ని పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. నిజాంపేట మండల వ్యాప్తంగా 28 పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. మెదక్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి అభ్యర్థి మండలంలోని పలు గ్రామాల పోలింగ్ కేంద్రాలను సందర్శించి ఓటింగ్ ప్రక్రియ పరిశీలించారు. కల్వకుంటలో బీఆర్ఎస్ జిల్లా ఎన్నికల ఇన్‌చార్జ్ కంఠారెడ్డి తిరుపతిరెడ్డి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

జిల్లా కేంద్రంలోని జూనియర్ కళాశాల పోలింగ్ బూత్ నంబర్ 131 వద్ద ఓటు హక్కును వినియోగించుకొని వస్తున్న బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు గంగాధర్‌పై, మాజీ కో అప్షన్ మెంబర్ సాధిక్‌లపై కాంగ్రెస్ నాయుకులు అరిఫ్ జలీల్, మహ్మద్ జమీయొద్దీన్, సయ్యద్ తాహెర్ అలీ, ఎంఏ ఖాలీజ్‌లు ఆర్అండ్‌బీ రోడ్డు వద్ద బండిపై వస్తుండగా దాడి చేశారని గంగాధర్ తెలిపారు. కాంగ్రెస్ దాడి చేసిన కాంగ్రెస్ నాయకులపై మెదక్ పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.


ఓటు హక్కు వినియోగించుకున్న మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్ దంపతులు


చిన్నశంకరంపేట: గవ్వలపల్లిలో ఓటు హక్కును వినియోగించుకున్న బీఆర్ఎస్ నాయకుడు గంగాధర్‌రావు


రామాయంపేటలో బూత్ సిబ్బందికి సూచనలిస్తున్న అబ్జర్వర్ సంజయ్‌కుమార్


రామాయంపేటలో ఓటు వినియోగించుకున్న యువతులు


చిన్నశంకరంపేటలో పోలింగ్ కేంద్రం వద్ద పోలీలకు సూచనలు ఇస్తున్న ఎస్పీ రోహిణి ప్రియదర్శిని


చిన్నశంకరంపేట జంగరాయిలో ఓటు హక్కును వినియోగించుకున్న ఎంపీపీ ఆవుల భాగ్యలక్ష్మి


దాడి ఘటనపై మెదక్ పీఎస్ వద్ద మాట్లాడుతున్న బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు గంగాధర్


ఓటు హక్కు వినియోగించుకున్న మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లికార్జున్‌గౌడ్


ఓటు హక్కు వినియోగించుకున్న డాక్టర్ చంద్రశేఖర్ దంపతులు


ఓటు హక్కును వినియోగించుకున్న టీఎన్జీవో అధ్యక్షుడు నరేందర్ కుటుంబ సభ్యులు


వీల్ చైర్‌లో వృద్ధురాలును తీసుకెళ్తున్న కుటుంబ సభ్యులు


రామాయంపేటలో పోలింగ్ బూత్‌ల వద్ద మొహరించిన పోలీసు బలగాలు


రామాయంపేటలో ఎన్నికల బూత్‌ను పరిశీలించి తహసీల్దార్‌కు సూచనలిస్తున్న ఎస్పీ


రామాయంపేటలో ఓటు హక్కు వినియోగించుకున్న మున్సిపల్ చైర్మన్ దంపతులు


మెదక్: మాల్కాపూర్‌లో ఓటు హక్కు వినియోగించుకున్న దివ్యాంగుడు


రామాయంపేట: ఒకే కుటుంబం నుంచి మొదటి సారి ఓటు వేసిన సుచరిత, శృతిచందన, విజేత